# జనపదం
JANAPADHAM

హైదరాబాద్ | శనివారం 21 సెప్టెంబర్ 2024 | సంచిక: 1 సంపుటి: 103 తెలుగు దినపత్రిక




## సింగరేణికి 'దసరా' జోష్..

- కార్మికులకు పండుగ బోనస్....
- అందనున్న రూ.796 కోట్లు
- ఒక్కొక్కరికి రూ. 1.90 లక్షలు
- తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రూ.5 వేలు అందజేత
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2



## బాపూజీ పట్టుదల ప్రభావితం చేసింది..

- ఉద్యమ వేళ ఆయన పోరాటమే స్ఫూర్తి..
- మాజీ సీఎం కేసీఆర్..
- కొండా లక్ష్మణ్‌కు ఘనంగా నివాళి..

3

## లడ్డూ వివాదం..



- జగన్ పై చర్యలు తీసుకోవాలని కేంద్రహోం శాఖకు ఫిర్యాదు..
- కలకలం రేపిన కల్తీ నెయ్యి వ్యవహారం
- అంతా కట్టు కథ అంటున్న మాజీ సీఎం జగన్
- అంత తక్కువ ధరకు నాణ్యమైన నెయ్యి ఎలా ఇస్తారు : టీటీడీ ఈవో
- ఆందోళనలో భక్తులు..

3

## పవిత్రతను కాపాడండి..

అన్యమతస్తులకు ఉద్యోగాలతోనే ఉపద్రవం..
ఏపీ సీఎంకు కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ...



# హైడ్రా పవర్స్..

## అప్పుడే హిమాయత్ సాగర్ వైపు బుల్డోజర్లు..

- 83 కట్టడాలకు చెక్ పెట్టే వ్యూహం..
- సన్న వడ్లకు రూ.500 బోనస్
- ఆర్ఆర్ఆర్ ను ఖరారు చేసేందుకు 12 మందితో కమిటీ ఏర్పాటు
- మనోహరాబాద్ మండలంలో లాజిస్టిక్ హబ్
- ఎస్ఎల్ బీసీ టన్నెల్ రివైజ్ ఎస్టిమేట్ పనులకు ఆమోదం
- రూ.4637 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం..
- పలు పేర్ల మార్పునకు గ్రీన్ సిగ్నల్..

**ఉన్న బలానికి అదనం తోడైనట్టు.., దూకుడుకు మరింత శక్తిని అందజేసినట్టు., ఆటంకాలకు అవకాశం లేకుండా, అవకాశాలను ఆపేలా ఉండకుండా.. హైడ్రా ఇప్పుడు మరింత హైపవర్ గా రూపాంతరం చెందింది. ఆక్రమణలు, అక్రమాల అంతుచూడడమే లక్ష్యంగా ఏర్పాటైన ఈ వ్యవస్థను కేబినెట్ ఇంకా బలీయంగా మార్చింది. ఇన్నాళ్లు 'ఆధారపడిన' తీరు నుంచి ఇప్పుడు ప్రత్యేక విధివిధానాలతో చెలరేగి పోయేలా తయారు చేసింది. మంత్రివర్గ సమావేశంలో హైడ్రాకు అతీత శక్తులను అప్పగించడానికి నిర్ణయించడంతో పని మరింత సాఫీగా, ఆలస్యానికి ఆస్కారం లేకుండా చేయడానికి మార్గం సుగమం చేసినట్లైంది. అడ్డూ అదుపు లేకుండా సాగిన కబ్జాల పర్వానికి చరమగీతం పాడాల్సిన సమయాన్ని గుర్తు చేస్తూ ఎవరిపై డిపెండ్ కాకుండా, ఎక్కడా డిలే జరగకుండా తన పనిలో తాను చొచ్చుకెళ్లేందుకు అతీత శక్తులను కేబినెట్ ఆపాదించింది.**

**జనపదం, బ్యూరో**

హైడ్రాకు విస్తృత అధికారాలు కల్పిస్తూ రాష్ట్ర మంత్రి వర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి చట్టబద్ధత కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో సుమారు మూడు గంటల పాటు సాగిన మంత్రివర్గ సమావేశం వివిధ అంశాలపై చర్చించింది. పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో ప్రధానంగా హైడ్రాను మరింత బలోపేతం చేసేవిధంగా పలు అధికారాలను కట్టబెట్టింది. ఓఆర్ఆర్ కు లోపల చెరువులు, నాలాలు కబ్జాల కట్టడికి హైడ్రాకు పూర్తి అధికారాలను అప్పగించింది. అలాగే ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ లో నిర్మాణాలను తొలగించేందుకు అధికారాలు కల్పించామని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన హైడ్రాకు ముందు ఎలాంటి సమస్యలు రాకుండా ఉండాలన్న లక్ష్యంతో మంత్రివర్గం కూలంకషంగా చర్చించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం హైడ్రాకు అధికారులు, సిబ్బంది కొరత ఉన్న నేపథ్యంలో 150 మంది అధికారులను, 946 అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను అలాట్ చేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని తెలిపారు. శివారులోని 51 గ్రామ పంచాయతీలు హైడ్రా పరిధిలోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్‌కు లోపల ఉన్న గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్ లో కలిపామని, అన్నీ శాఖలకు ఉన్న స్వేచ్ఛ హైడ్రా కు ఇస్తున్నామని చెప్పారు. ఓఆర్ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ ......(తరువాయి 2లో)



### రెండు రోజుల్లో అవన్నీ కూల్చుడే..

హిమాయత్ సాగర్ పై హైడ్రా చూపు...
వివరాలతో కదులుతున్న కమిషన్..
బడా నేతలవే అని నిర్ధారణ

3




### నేమ్ ఛేంజ్..

మూడు విశ్వ విద్యాలయాలకు పేర్లు మార్పు..
కోఠి ఉమెన్స్ కాలేజీ ఇక చాకలి ఐలమ్మ యూనివర్సిటీ...
కేబినెట్ ఆమోదం...



## కాళేశ్వరం కూల్తే ఈ నీళ్లెక్కడివి..

- కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి చూడాలి..
- మల్లన్న సాగర్ నీళ్లుచూస్తే కడుపు నిండింది..
- కేసీఆర్ కట్టించిన ప్రాజెక్టుతోనే జలకళ..
- ప్రజాధనాన్ని వృథా అంటూ ప్రచారంతో లబ్ధి పొందారు..
- మాజీ మంత్రి హరీష్ రావు..
- మల్లన్నసాగర్ ను సందర్శించిన బీఆర్ఎస్ బృందం..
- రేవంత్ సర్కార్ తీరుపై నిప్పులు..

**జనపదం, బ్యూరో**

కేసీఆర్ కట్టించిన మల్లన్న సాగర్ 21 టీఎంసీల నీటితో సముద్రంగా కనిపిస్తున్నదని, ఈ దృశ్యాన్ని చూస్తుంటే కడుపు నిండినంత సంతోషం ఉందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కొట్టుకుపోయిందని, మునిగిపోయిందనే వాళ్లకి నిండిన మల్లన్న సాగర్ చెంపపెట్టు లాంటి సమాధానమన్నారు. లక్ష కోట్లు వృథా అయిందని, కాళేశ్వరం ప్రాజెక్టు పోయిందని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు అబద్ధం అని గలగల పారుతున్న గోదావరి నీళ్లే సమాధానం చెబుతాయన్నారు. శుక్రవారం మాజీ మంత్రిహరీష్ రావు మల్లన్న సాగర్ కు రికార్డు స్థాయిలో 21 టీఎంసీల నీరు విడుదలైన సందర్భంగా ప్రాజెక్ట్ ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కాళేశ్వరం కొట్టుకుపోయి ఉంటే ఈరోజు మల్లన్న సాగర్ లో 21 టీఎంసీల నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయని కాంగ్రెస్ నాయకులు చెప్పాలన్నారు. ఎల్లంపల్లి నుంచి లక్ష్మీ బ్యారేజ్, అన్నపూర్ణ బ్యారేజ్, రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ దాకా గోదావరి ......(తరువాయి 2లో)



## పూర్తి చేసి తీరుతాం..

- గత పాలకుల తప్పిదాలతో పెనుభారం..
- ఎస్ఎల్బీసీ తో సస్యశ్యామలం..
- పాదయాత్రలో చెప్పినట్టే సమీక్ష చేస్తున్నాం...
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..

2



## మళ్లా.. వానలు..

- రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు..
- హైదరాబాద్ లో దంచికొట్టింది..
- జిల్లాల్లో కూడా ఓ మోస్తరుగా...
- రెండు రోజులు వర్షతీవ్రత..

**జనపదం, హైదరాబాద్ సిటీ:** రాజధాని హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడ్డాయి. శుక్రవారం మధ్యాహ్నం వరకు ఎండగా ఉన్నా, ఆ తర్వాత నుంచి ఆకాశం మబ్బులు పట్టి కనిపించింది. సాయంత్రం తీవ్ర మేఘాలు కమ్ముకుని వాతావరణం చల్లబడింది. చిన్నగా మొదలైన వాన మోస్తరుగా మారింది. హైదరాబాద్ లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. సికింద్రాబాద్, మలక్ పేట్, తార్నాక, మెట్టుగూడ, ఉప్పల్, బాలానగర్, నాంపల్లి, రామాంతపూర్, పహాడీషరీఫ్, తుక్కుగూడ తదితర ప్రాంతాల్లో భారీగా వానపడింది. ఆయా ఏరియాల రోడ్లు చెరువులను తలపించాయి. అలాగే ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నిజామాబాద్ తో పాటు పలు ఇతర జిల్లాలో కూడా మోస్తరు వర్షం పడింది.

## కొత్త మార్కెట్ కమిటీలు...

- 16 అగ్రికల్చర్ మార్కెట్లకు నియామకం..
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కార్..
- వివరాలు వెల్లడించిన మంత్రి తుమ్మల



**జనపదం, హైదరాబాద్:**

రాష్ట్ర సర్కార్ 16 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాన్ని నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసిందని, వాటితో పాటు మొత్తం 64 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాన్ని నియమించిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన మార్కెట్ కమిటీలకు కూడా కొత్త కమిటీలను ......(తరువాయి 4లో)



## నెక్స్ట్ ఎవరూ..?

### కమిషన్ ముందుకు కేసీఆరే.. అని లీకులు..

- వేగంగా 'కాళేశ్వరం' విచారణ..
- పూర్తివివరాలతో కూపీ లాగుతున్న కమిషన్
- శుక్రవారం ఇంజినీర్ల ఎంక్వైరీ..
- రీసెర్చ్ జరుగుతుండగానే కన్స్ట్రక్షన్ జరిగినట్లు వెల్లడి..
- మూడు బ్యారేజీలపై రీసెర్చ్ ఇంజినీర్ల క్లారిటీ
- నీళ్లు స్టోరేజ్ చేయడం వల్లే మేడిగడ్డ డ్యామేజీ
- వరద వచ్చినప్పుడు గేట్లు ఎత్తడంలో నిర్లక్ష్యం
- భారీగా నీటిని నిల్వ చేయడంతో బ్యారేజీలో సమస్యలు
- బఫెల్ బ్లాక్లో మార్పులకు నివేదించాం.. ప్రభుత్వం పక్కన పెట్టిందని వెల్లడి
- ఘోష్ కమిషన్ ఎదుట తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్చ్ లేబోరేటరీ అధికారులు, ఇంజినీర్ల వివరణ

4



## రేవంత్‌కు రిలీఫ్..

- ఓటుకు నోటు కేసులో ఊరట..
- కేసు బదిలీ చేయలేమన్న న్యాయస్థానం..
- విచారణలో జోక్యం చేసుకోవద్దంటూ సీఎంకు ఆదేశాలు

2



## జానీకి రిమాండ్..

- నేరం అంగీకరించిన డ్యాన్స్ మాస్టర్
- 16 ఏళ్ల వయస్సులోనే బాధితురాలిపై లైంగిక దాడి
- రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు
- జానీ మాస్టర్ కు 14 రోజుల రిమాండ్

4

## జేసీ సహా ఆరుగురు జిల్లా ఆఫీసర్లపై కేసు

**ఉపాధ్యాయుడి సస్పెన్షన్ లో డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీపై ఎఫ్ఐఆర్ తప్పుడు నివేదిక ఇచ్చారని బాధితుడి ఫిర్యాదు..**

**జనపదం, ఆసిఫాబాద్ :** ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఆర్టీఐ కార్యకర్త మహ్మద్ అష్రఫ్ పై తప్పుడు నివేదిక ఇచ్చిన జిల్లా స్థాయి కమిటీ పై కాగజ్ నగర్ రురల్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. అష్రఫ్ పై 11 అంశాలపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేసిన జిల్లా స్థాయి కమిటీ తప్పుడు నివేదిక ఇచ్చి కేసును తప్పుదు దోవ పట్టించిందని అష్రఫ్ ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ బి రాజేశం, ఎస్సీ డెవలప్ మెంట్ ఆఫీసర్ సజీవన్, జిల్లా బీసీ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మైనారిటీ అధికారి షేక్ మహమూద్, జిల్లా ఇన్చార్జి వ్యవసాయ శాఖాధికారి ఆర్ శ్రీనివాస్ రావు, ఇంటర్ విద్యా శాఖ నోడల్ అధికారి జి శ్రీధర్ పై 166, 166 ఏ, 167, 464, 499, 500, 501 సెక్షన్ల కింద కేసు నమోదైంది.

# హైడ్రా పవర్స్..

**(మొదటిపేజీ తరువాయి)** బాడీలు ఉన్నాయి. వాటిల్లో 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్‌లో విలీనం చేయాలని నిర్ణయించమన్నారు.

**ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ కు కమిటీ..**
ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీని ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో 12 మందితో కమిటీ ఉంటుందని వివరించారు. కమిటీ కన్వీనర్‌గా ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉంటారని, వీటన్నిటితో పాటూ పోలీ సు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్పీఎల్‌కు కూడా వర్తిస్తుందని పొంగులేటి చెప్పారు.

**లాజిస్టిక్ పార్క్..**
మనోహరాబాద్‌లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి వివరించారు. అలాగే రాష్ట్రంలోని 8 వైద్య కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం, 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ కూడా ఇవ్వనున్నట్టు చెప్పారు. అదీ కాకుండా ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఏటూరునాగారం ఫైర్ స్టేషన్‌కు 34 మంది సిబ్బంది మంజూరు చేశారు. కోస్గి ఇంజినీరింగ్ కళాశాల, హకీంపేటలో జూనియర్ కళాశాల మంజూరు చేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వివరించారు.

**సన్నాలకు రూ.500 బోనస్..**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రూ. 500 బోనస్ చెల్లించనున్నట్లు మంత్రి తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఇది కూడా తీర్చనున్నట్టు చెప్పారు. మూడు యూనివర్సిటీలకు పేర్లు మార్పుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని, వాటిలో కోఠి ఉమెన్స్ కాలేజీ పేరును చాకలీ ఐలమ్మగా మార్చుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని, అలాగే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కి సురవరం ప్రతాప్ రెడ్డి పేరుగా, హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు మార్చుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వివరించారు.
అనంతరం ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్ బీసీ టన్నెల్ వర్క్స్ పనుల కోసం రూ.4,637 కోట్లకు రివైజ్ ఎస్టిమేషన్ ఇచ్చామన్నారు. రెండేళ్లలో ఈ టన్నెల్ పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ టన్నెల్ చారిత్రాత్మకం కానుందని, శ్రీశైలం ప్రాజెక్ట్ డెడ్ స్టోరేజ్ నుంచి కృష్ణ వాటర్ తీసుకుని అవకాశం ఉంటుందన్నారు. అలాగే డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పెండింగ్ పనులను తొందరగా పూర్తి చేస్తామని కూడా చెప్పారు. ప్రతినెలా 400 మీటర్లు టన్నెల్ వర్క్స్ పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇక జనవరి నుంచి రేషన్ కార్డ్ లకు సన్న బియ్యం ఇవ్వనున్నట్టు చెప్పారు.
మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్ బీసీపై గతంలో తాను అసెంబ్లీలో ప్రస్తావిస్తే అప్పటి సీఎం కేసీఆర్ వ్యంగ్యంగా మాట్లాడారన్నారు. దీనిని ఆ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు టన్నెల పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేస్తుందన్నారు. యేటా రెండు పంటలకు కాలువ ద్వారా ఎస్ఎల్ బీసీ నీళ్లొస్తాయన్నారు. ఇది పూర్తి అయితే తనకు, కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తుందో అన్న రాజకీయ దురుద్దేశ్యంతోనే కేసీఆర్ పూర్తిచేయలేదని విమర్శించారు. ఈ ఎస్ఎల్ బీసీతో నల్గొండ జిల్లాకు పూర్తిగా ఫ్లోరైడ్ దూరం అవుతుందని మంత్రి వివరించారు.





**పుష్కలంగా నీరు..**
శ్రీశైలం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీ ఉన్న ఎస్ఎల్బీసీ పూర్తి అయితే నాగర్ కర్నూల్, నల్లగొండ జిల్లాలకు సాగు, తాగునీరు అందుతుందన్నారు. నక్కలగండి, ఉదయ సముద్రం, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో నెల నెల నిధులు కేటాయించి పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, చేస్తున్న పనులను నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లాలన్నారు. సబ్ స్టేషన్లు, ఇతర విద్యుత్తు అవసరాలకు సంబంధించి ఎమ్మెల్యేలు ఇచ్చే ప్రతిపాదనలను పరిశీలించి విద్యుత్ అధికారులు వెంటనే అనుమతులు ఇవ్వాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

# పూర్తి చేసి తీరుతాం..

**గత పాలకుల తప్పిదాలతో పెనుభారం..**
**ఎస్ఎల్బీసీ తో సస్యశ్యామలం..**
**పాదయాత్రలో చెప్పినట్టే సమీక్ష చేస్తున్నాం...**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..**

**జనపదం, హైదరాబాద్ సిటీ:** ఎస్ఎల్బీసీ పూర్తికి నెలవారీగా నిధులు కేటాయిస్తామని, నెలకు 400 మీటర్లు చొప్పున సొరంగం తవ్వితే 14 కోట్లు నిధులు అవసరమవుతాయని, 20 నెలల్లో ప్రాజెక్టు పూర్తికి అవకాశం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. నెలకు 400 మీటర్లకంటే ఎక్కువ తవ్వినా ఎంత మేరకు తవ్వితే అంత మేరకు బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రెండు సంవత్సరాలు క్యాలెండర్ నిర్ణయించుకుని ఎస్ఎల్బీసీని పూర్తి చేయాలని కోరారు. శుక్రవారం శ్రీశైలం ఎడమ కాలువ సొరంగ మార్గం (ఎల్ఎల్బీసీ) ప్రాజెక్టు సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేస్తామని, ఉమ్మడి నల్లగొండ, నాగర్ కర్నూల్ జిల్లాలను సస్యశ్యామలం చేస్తామన్నారు. గత పాలకులు, గడిచిన పది సంవత్సరాల్లో ఒక్క కిలోమీటర్ కూడా తవ్వకుండా శ్రీశైలం సొరంగ మార్గాన్ని గాలికి వదిలేశారన్నారు. రూ.1000 కోట్ల బడ్జెట్ తో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు వ్యయం గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా 4వేల కోట్లకు పెరిగి రాష్ట్ర ఖజానాపై పెను భారం పడిందన్నారు. సీఎల్పీ నేతగా తను, పీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్, ఆ తర్వాత పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్, కోమటిరెడ్డి సొరంగ మార్గం పూర్తికి ఆనాటి ప్రభుత్వం పై తీవ్రవత్తిడి తెచ్చామని, పోరాటాలు కూడా చేశామని గుర్తు చేశారు.

**పదేళ్లలో ఒక్క ఎకరాకు నీరులేదు..**
గోదావరిపై లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కుంగిపోయిందని, కృష్ణానది పై దృష్టి పెట్టకపోవడంతో పాలమూరు పూర్తి చేయలేదని డిప్యూటీ సీఎం అన్నారు. నీళ్ల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అటు గోదావరి, ఇటు కృష్ణ నుంచి గత పది ఏళ్లలో ఒక్క ఎకరాకు నీళ్లు రాలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన జలయజ్ఞం ప్రాజెక్టులను గత పాలకులు పూర్తి చేసి ఉంటే ఈ రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేదన్నారు. నీళ్ల కోసమే సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని, ప్రగతిలో ఉన్న ప్రాజెక్టును వదిలేసి రీడిజైన్ల పేరిట గత ప్రభుత్వం లక్షల కోట్లు దోపిడీ చేసిందని, ఫలితంగా రాష్ట్ర ఖజానా దివాలా తీసి ఏడు లక్షల కోట్ల మేర అప్పులు పేరుకుపోయాయన్నారు.

**పాదయాత్రలో వివరణ..**
రాష్ట్రంలోని పరిస్థితులను చూసిన బాధతోనే గత ఏడాది మండుటెండల్లో మార్చి నుంచి జూలై వరకు నాలుగు నెలల పాటు రాష్ట్రంలో పాదయాత్ర చేశానని భట్టి గుర్తు చేశారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా అన్ని ప్రాజెక్టుల దగ్గరకు వెళ్లి లెక్కలతో సహా రాష్ట్ర ప్రజలకు వివరించానని, ఆ క్రమంలో ఎస్ఎల్బీసీ దగ్గరకు సైతం వచ్చానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేయడం లేదు వచ్చేది ఇందిరమ్మ ప్రభుత్వమే రాగానే ఇక్కడే కూర్చొని సమీక్ష చేసి ప్రాజెక్టును పూర్తి చేస్తామని నాడు పీపుల్ మార్చ్ పాదయాత్రలో ప్రకటించానని, ప్రజలందరి ఆశీస్సులతో అన్నట్టుగానే రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకుంది. ఆరు నెలలు, ఏడాది రెండు సంవత్సరాలు, ఐదు సంవత్సరాలలో పూర్తయ్యే ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించి ముందుగా పూర్తయ్యే ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

# పరిశోధన సామర్థ్యం పెంచుకోవాలి..

**కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన ఉండాలి..**
**76వ బ్యాచ్ ఐపీఎస్ పాసింగ్ ఔట్ పరేడ్ లో కేంద్రమంత్రి నిత్యానందరాయ్**



**జనపదం, హైదరాబాద్:** నేర నియంత్రణ, పరిశోధన సామర్థ్యం పెంచుకోవాలని ట్రైనీ ఐపీఎస్ లకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరావ్ సూచించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్ల నుంచి కొత్త కొత్త అంశాలను నేర్చుకోవాలన్నారు. ప్రస్తుత డిజిటల్ టెక్నాలజీ యుగంలో ఎప్పటికప్పుడు అప్ డేట్ అవుతూ నేరాల కట్టడికి కృషి చేయాలన్నారు. అలాగే ఈ ఏడాది నుంచి అమల్లోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి వుండాలన్నారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో జరిగిన 76వ బ్యాట్ ఐపీఎస్ పాసింగ్ ఔట్ పరేడ్ లో కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ ఐపీఎస్ అధికారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న యువ ఐపీఎస్ లకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ పోలీసింగ్ భవిష్యత్ అంతా ఐపీఎస్ అధికారులపై ఆధారపడి ఉందన్నారు. తమ సేవలతో దేశాన్ని అత్యున్నతమైన స్థానంలో నిలబెడతారనే విశ్వాసం తమకుందన్నారు. కొవిడ్ సమయంలో పోలీసుల చేసిన సేవలను మరువలేమని కొనియాడారు. ఉగ్రవాదులు, సంఘవిద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. పెరుగుతోన్న నేరాలను అరికట్టడానికి కృషి చేయాలన్నారు. సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్స్ ద్వారా కేసులను సత్వరమే పరిష్కరించుకునే వీలుందన్నారు. ఈ క్రమంలో నేరస్తులను పట్టుకుని త్వరగా శిక్షలు పడేలా చూడాలన్నారు.
188 ట్రైనీ ఐపీఎస్ లు ఔట్ పోస్టు..
2023 బ్యాచ్‌కి చెందిన 188 మంది ట్రైనీ ఐపీఎస్‌లు శిక్షణ పూర్తి చేస్తుకున్నారు. వీరిలో 56 మంది మహిళా ఐపీఎస్‌లు ఉన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న 188 మంది ట్రైనీ ఐపీఎస్‌ల్లో ఇంజినీరింగ్ చదివిన వారు 109 మంది, ఎంబీబీఎస్ పూర్తి చేసిన వారు 15 మంది ఉండం గమనార్హం. అలాగే, లా (న్యాయ శాస్త్రం) పట్టా పొందిన వారు నలుగురు ఉండగా, ఆర్ట్స్ విభాగంలో డిగ్రీ పొందిన వారు 28 మంది, సైన్స్ విభాగాల్లో డిగ్రీ చేసిన వారు 22 మంది, కామర్స్ విభాగం వారు ఎనిమిది మంది, ఇతర డిగ్రీలు చేసిన వారు ఇద్దరు ఉన్నారు. 188 మంది ట్రైనీ ఐపీఎస్‌ల్లో యువత అధికంగా ఉన్నారు. 25 ఏళ్ల లోపు వారు 15 మంది ఉండగా, 25-28 ఏళ్ల లోపు వారు 102 మంది ఉన్నారు. మొత్తం 54 మంది మహిళా ఐపీఎస్‌లు ఉండగా వారిలో 38 మంది అవివాహితలు. అలాగే, 134 మంది పురుషుల్లో 116 మంది అవివాహితులు ఉన్నారు. కాగా, 76వ ఆర్ఆర్ (రెగ్యులర్ రిక్రూట్) ఐపీఎస్ బ్యాచ్‌లో 188 మంది భారతీయులు, 19 మంది విదేశీయులు కలిపి మొత్తం 207 మంది ఫేస్-1 బేసిక్ కోర్సులో శిక్షణ పూర్తి చేశారని అకాడమీ డైరెక్టర్ డైరెక్టర్ అమిత్ గార్గ్ తెలిపారు. 19 మంది విదేశీయుల్లో నేపాల్, భూటాన్, మారిషస్, మాల్దీవులకు చెందిన వారు ఉన్నారన్నారు.

# ఆరోగ్య స్థితిగతులపై కమిటీ..

**ముగ్గురు వైద్యులతో నియమించిన కేటీఆర్..**
**అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించనున్న సభ్యులు..**
**ప్రభుత్వానికి నివేదిక**

**జనపదం, హైదరాబాద్:** మాజీ మంత్రి డాక్టర్ రాజయ్య అధ్యక్షతన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తో కేటీఆర్ కమిటీని ఏర్పాటు చేశారు. గాంధీ ఆసుపత్రిలో మా తాశిశు మరణాలతో పాటు రాష్ట్రంలో నెలకొన్న దు ర్భరమైన వైద్య ఆరోగ్య పరిస్థితుల పై భారత రాష్ట్ర సమితి ఒక నిజనిర్ధారణ, అధ్యయన కమిటీని ఏర్పా టు చేసింది. ఈ మేరకు శుక్రవారం భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఏర్పాటు చేసిన ఈ కమిటీ లో మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య తో పాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఉంటారని తెలిపారు. డాక్టర్ రాజయ్య ఆధ్వర్యంలో ఈ కమిటీ గాంధీ ఆసుపత్రి తో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రిలను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయ నం చేసి నిర్మాణాత్మకమైన సూచనలతో కూడిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించనున్నట్లు కేటీఆర్ తెలిపారు.

# రేవంత్ కు రిలీఫ్..

**ఓటుకు నోటు కేసులో ఊరట..**
**కేసు బదిలీ చేయలేమన్న న్యాయస్థానం..**
**విచారణలో జోక్యం చేసుకోవద్దంటూ సీఎంకు ఆదేశాలు**



**జనపదం, ఢిల్లీ:** ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట లభించింది. ఈ కేసుపై విచారణను వేరే రాష్ట్ర హైకోర్టు బదిలీ చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను ఈరోజు సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఇరువురి తరఫున న్యాయవాదుల వాదనలు విన్న ధర్మాసనం.. రేవంత్ తరఫున న్యాయవాదుల వాదనలతో ఏకీభవించింది. ఈ కేసును వేరే రాష్ట్ర హైకోర్టుకు బదిలీ చేసేందుకు నిరాకరించింది. విచారణను సీఎం ప్రభావితం చేస్తారనే అపోహలు తప్ప ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంది. ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ ను ఎంటర్‌టైన్ చేయలేమని స్పష్టం చేసింది.

**రేవంత్‌కు ఆదేశాలు..**
ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని తేల్చి చెప్పింది. ఈ కేసు వివరాలను సీఎం రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయొద్దని ఏసీబీకి ఆదేశాలు ఇచ్చింది. రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు నిరాకరించింది. భవిష్యత్ లో సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసులో జోక్యం చేసుకుంటే పిటిషనర్ మరోసారి సుప్రీం కోర్టు ఆశ్రయించవచ్చని పేర్కొంది.

**ఈ కేసు ఏంటి..?**
2015లో తెలంగాణలో ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా నామినేటెడ్ ఎమ్మెల్యేను ప్రలోభ పెట్టేందుకు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి ప్రయత్నించారని తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. రేవంత్ రెడ్డి, నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్ తో చర్చలు జరిపిన వీడియోను సైతం ఏసీబీ విడుదల చేయడంతో అది సంచలనంగా మారింది. ఆ కేసులో రేవంత్ రెడ్డి అరెస్ట్ అయ్యి జైలుకు కూడా వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రబాబు స్టీఫెన్ సన్ తో జరిపిన ఫోన్ సంభాషణలు కూడా బయటకు రావడంతో కేసు మరింత సంచలనంగా మారింది. నాటి సీఎం కేసీఆర్, అప్పటి ఏపీ ప్రతిపక్ష నేత జగన్ చంద్రబాబును టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. ఏపీలో దోచుకున్న డబ్బుతో చంద్రబాబు తెలంగాణలో ఎమ్మెల్యేలను కొనాలని ప్రయత్నించారని వైసీపీ నేతలు ఆరోపించారు.

## లైంగిక దాడి కేసులో 20 ఏళ్ల జైలు..

**జనపదం, చిట్యాల :** బాలికపై లైంగికదాడి చేసిన కేసులో నిందితుడికి ప్రత్యేక కోర్టు ఇరవై సంవత్సరాల జైలు శిక్ష పది వేలు జరిమానా విధించిదని చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పొనగండ్ల గ్రామానికి చెందిన ఎలాబద్రి సురేష్ అనే వ్యక్తి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికపై లైంగికదాడి చేశాడని బాలిక తండ్రి 16-05-2020 లో రేగొండ లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు అప్పటి ఎస్సై రాజన్ బాబు కేసు నమోదు చేసి పోక్సో చట్టం ప్రకారం ఎస్డీపీఓ సంపత్ రావు విచారణ చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుత సీఐ డి మల్లేష్, ఎస్ఐ అశోక్, ప్రత్యేక చొరవతో సకాలంలో ప్రత్యేక సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా పోక్సో కేసుల ప్రత్యేక కోర్టు జడ్జి నిందితుడు సురేష్ కి శుక్రవారం ఇరవై సంవత్సరాల జైలు శిక్ష, పది వేల రూపాయలు జరిమానా విధించినట్టు సీఐ తెలిపారు.



# కాళేశ్వరం కూల్తే ఈ నీళ్లెక్కడివి..

**(మొదటిపేజీ తరువాయి)** జలాలు ప్రవహిస్తున్నాయంటే అది కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉండడం వల్లే సాధ్యమైందన్నారు. మల్లన్న సాగర్ నిండుకుందలా ఉంది అంటే కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగం కాదా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద పండే ప్రతి పంటలో కేసీఆర్ పేరు ఉందని, ప్రతి రైతు గుండెల్లో కేసీఆర్ పేరు నిలబడి ఉంటుందన్నారు.

**దుష్ప్రచారం మానుకోవాలి..**
కాళేశ్వరం కొట్టుకుపోయిందనే మూర్ఖపు ప్రచారాన్ని కాంగ్రెస్ మానుకోవాలని హరీష్ రావు అన్నారు. కేసీఆర్ కట్టించిన అన్నపూర్ణలో మూడు టీఎంసీలు, రంగనాయక సాగర్ లో మూడు టీఎంసీలు, మల్లన్న సాగర్లో 21 టీఎంసీలు నింపుకున్నామని, కొండపోచమ్మలో పది టీఎంసీల నీళ్లు నింపుకున్నాం అంటే ఇది కేసీఆర్ కృషివల్లే సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటికి దుష్ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ వి డైవర్షన్ పాలిటిక్స్ అని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ది రైతులకు నీళ్లిచ్చే తపన. తమది వాటర్ డైవర్షన్ అయితే, కాంగ్రెస్ వాళ్లది అటెన్షన్ డైవర్షన్ అని మండిపడ్డారు. 21 టీఎంసీలతో సముద్రాన్ని తలపించే మల్లన్న సాగరే కాళేశ్వరానికి సజీవ సాక్ష్యంగాకనిపిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ నాయకులు వచ్చి మల్లన్న సాగర్ లో పసుపు కుంకుమ వేసి పాపాన్ని కడిగేసుకోవాలన్నారు. నీళ్లతో మెదక్, యాదాద్రి, సిద్దిపేట జిల్లాల్లో పంటలు పండడం కాంగ్రెస్ వాళ్లకి ఇష్టం లేనట్టుగా కనిపిస్తుందన్నారు. యాసంగి పంటకు బ్రహ్మాండంగా మూడు నాలుగు జిల్లాలకు నీళ్లు రాబోతున్నాయన్నారు. నీళ్లు వచ్చిన సంతోషంతో రైతులు గోదావరి జలాలకు పసుపు కుంకుమ వేసి దండం పెట్టుకుందామని వచ్చామని, దాన్ని కూడాకాంగ్రెస్ అడ్డుకోవాలని చూడడం దుర్మార్గం అన్నారు. మల్లన్న సాగర్ పూర్తయింది, కాలువలు 90శాతం అయ్యాయి. మిగతా పనులను ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నట్టు చెప్పారు.

**సీఎం తెలుసుకోవాలి..**
రేవంత్ రెడ్డి హైదరాబాదుకు మంచినీళ్లు తీసుకపోతా, మూసీకి నీళ్లు తీసుకుపోతా అని అంటున్నాడంటే అందుకు కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం మల్లన్న సాగరే దిక్కు అయింది కదా అని నిలదీశారు. ఎన్నికల ముందు అబద్దాలు ప్రచారం చేశారని, లక్ష కోట్లు వృథా అయ్యాయని సర్వం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేశారన్నారు. అయిందే రూ.93,000 కోట్ల ఖర్చు అయితే లక్ష కోట్లు వృథా అయ్యాయని విష ప్రచారం చేశారన్నారు. ఇంకా అబద్దాలను నమ్మి అబద్దాలను ప్రచారం చేసేవాళ్లు మల్లన్న సాగర్ కొచ్చి చూడాలన్నారు. గతేడాది ఆగస్టులో చేప పిల్లలు వేశామని, ఇప్పుడు సెప్టెంబర్ వెళ్లిపోబోతున్నా ఇంకా చేప పిల్లల పంపిణీ జరగలేదన్నారు. కేసీఆర్ పుణ్యమా అని చెరువులు మంచిగైనాయని, నదులను ప్రాజెక్టులతో అనుసంధానం జరిగిందని, కాలం కాకపోయినా ప్రాజెక్టుతో చెరువులు నింపుకునే అవకాశాన్ని కేసీఆర్ ఇచ్చారనే విషయం రేవంత్ గుర్తు పెట్టుకోవాలన్నారు. అన్ని చెరువులు నిండుకుండలా ఉన్నాయని, ఎప్పటిలోగా చేప పిల్లల పంపిణీ చేస్తారో ప్రభుత్వం చెప్పాలన్నారు. అన్ని చెరువుల్లో, ప్రాజెక్టుల్లో రొయ్యలు, చేపలు వేసి బెస్త, ముదిరాజ్ సోదరులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.



# సింగరేణికి 'దసరా' జోష్..

**కార్మికులకు పండుగ బోనస్....**
**అందనున్న రూ.796 కోట్లు**
**ఒక్కొక్కరికి రూ. 1.90 లక్షలు**
**తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రూ.5 వేలు అందజేత**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**జనపదం, హైదరాబాద్ :** సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు అందించారు. సింగరేణి కార్మిక కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా దసరాకు ముందే బోనస్ ప్రకటించారు. గతేడాది సింగరేణి సంస్థ ఉత్పత్తి, గడించిన లాభాల ఆధారంగా బోనస్‌ను ప్రకటించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి రూ.1.90 లక్షలు, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేలు చొప్పున బోనస్ ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికులు అగ్రభాగాన నిలిచారని, ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంతో గని కార్మికుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి కొనియాడారు. అనంతరం సింగరేణి లాభాలు, విస్తరణ బోనస్‌కు సంబంధించిన వివరాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విలేకరులకు వివరించారు.
రాష్ట్రానికే తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థ రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాలకు బొగ్గు సరఫరా చేయడంతో ఇతర రాష్ట్రాలకు బొగ్గు ఎగుమతి చేస్తోంది. సింగరేణి కార్మికుల శ్రమతో 2023-24 సంవత్సరంలో సంస్థకు మొత్తంగా రూ.4,701 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులో సంస్థ విస్తరణ, పెట్టుబడులకు రూ.2,289 కోట్లు కేటాయించగా మిగిలినవి రూ.2,412 కోట్లు. ఇందులో మూడో వంతు రూ.796 కోట్లను కార్మికులకు బోనస్‌గా ప్రకటిస్తున్నాం. సింగరేణిలో మొత్తం 41,387 మంది శాశ్వత కార్మికులు, ఉద్యోగులు ఉన్నారు. ఒక్కొక్కరికి బోనస్ కింద రూ.1.90 లక్షలు అందించనున్నాం. గతేడాది సింగరేణి కార్మికులకు అందిన బోనస్ రూ.1.70 లక్షలు మాత్రమే. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఒకొక్కరికి అదనంగా రూ.20 వేలు అందున్నాయి.

**కాంట్రాక్ట్ కార్మికులకూ....**
సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. సంస్థలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్నారు. వారందరికీ తొలిసారిగా రూ.5 వేల బోనస్‌ను అందజేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దసరా పండగకు ముందే ఈ మొత్తాన్ని వారికి అందజేయనున్నట్లు చెప్పారు.
విలేకరుల సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్‌సాగర్‌రావు, సింగరేణి ఎండీ బలరాం, కార్మిక సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**విస్తరణే లక్ష్యంగా...**
సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాలను భవిష్యత్ అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాని ప్రకారం.. సోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాన్ని 1000 మెగావాట్లకు విస్తరించడం, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం, జైపూర్‌లోని ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రంలో మరో 1x800 మెగావాట్ల సామర్థ్యం గల విద్యుదుత్పత్తి కేంద్రం, రామగుండంలో టీఎస్ జెన్ కో ఆధ్వర్యంలో మరో 1x800 మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, ఒడిశాలోని నైనీ బ్లాక్‌పైన (పిట్‌హెడ్) 2,400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంస్థ పరిధిలోని వీకే ఓపెన్ కాస్ట్, గోలేటీ, నైనీ ఓసీలను ప్రారంభిస్తామని, సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లల కోసం నూతన రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణతో పాటు హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.



## మాయమైన కేసీఆర్ కిట్లు..

- న్యూట్రిషన్ లోపంతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలు
- పేరు మార్చి ఇవ్వాలని అసెంబ్లీలో కోరినం..
- కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేందుకు అన్ని వర్గాలు రెడీ
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

**జనపదం, మెదక్ :** తల్లీ బిడ్డ క్షేమంగా ఉండాలని ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసీఆర్ కిట్లు,. న్యూట్రిషన్ కిట్లు అందించారని, అయితే కాంగ్రెస్ వచ్చాక వాటిని బంద్ చేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. శుక్రవారం దుబ్బాకలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఇక్కడ ఏర్పాటు చేసిన గణపతులను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. టీఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తీక ఆధ్వర్యంలో సీమంతం కానుకగా గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందించామని తెలిపారు. ఎంతో మంది గర్భిణులు బాలింతలు న్యూట్రిషన్ లోపంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కు అభ్యంతరం ఉంటే కేసీఆర్ కిట్ పేరు మార్చయిన పథకాన్ని అమలు చేయాలని అసెంబ్లీలో కోరామన్నారు. అయినా ఆ పథకాలను అమలు చేయడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చారని, వాటిని అమలు చేయడం లేదన్నారు. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పారని, అలాగే రుణమాఫీ చేస్తానని మాట వానకాలం ముగుస్తున్న రైతుబంధు దిక్కులేదన్నారు. ఏపీలో మొదటి నెలలోనే నాలుగు వేల రూపాయల ఫించన్ ఇచ్చారని, కానీ రేవంత్ రెడ్డి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వెంటనే బీడీ కార్మికులు, వృద్ధులకు, వితంతులకు పింఛన్లు ఇవ్వలేదని, ప్రజలను మోసం చేసి అబద్ధాల కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడిందన్నారు. నిరుద్యోగులకు 5 లక్షల భరోసా కార్డు అని మోసం చేరని, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు అన్ని వర్గాల ప్రజలు రెడీగా ఉన్నాయన్నారు.

## కేబినెట్ కు సీతక్క ధన్యవాదాలు

**పలు నిర్ణయాలకు ఆమోదంపై మంత్రి హర్షం**



**జనపదం, హైదరాబాద్ :** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రం లో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు రాష్ట్రమంత్రి వర్గం సంపూర్ణ ఆమోదం తెలిపింది. ములుగు మెడికల్ కాలేజీకి 433 పోస్టులు మంజూరు ను మంత్రివర్గం ఆమోదించింది. దీంతో ములుగు మెడికల్ కాలేజ్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం క్యాబినెట్ పలు నిర్ణయాలకు ఆమోదం తెలపడం పట్ల మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఏటూరు నాగారం ప్రజల దశా బ్దాల కలను నెరవేర్చిన, ములుగు ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ములుగు మెడికల్ కాలేజీకి 433 మంది వైద్య సిబ్బందిని మంజూరు చేసిన కేబినెట్ సహచరులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.ఏటూ రు నాగారం ఫైర్ స్టేషన్ ఏర్పాటు తో పాటు, ఫైర్ స్టేషన్ కి 35 మంది సిబ్బంది ని మంజూరు చేస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతం, అటవీ ప్రాంతం అయిన ఏటూరు నాగారంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు అయితే ఎన్నో అగ్ని ప్రమాదాలను నివారించ గలుగుతామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## రాష్ట్ర విద్యుత్ నియంత్రణ సంఘం సలహా సభ్యుడిగా పట్లోళ్ల శశిధర్ రెడ్డి



**జనపదం, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ సంఘం రాష్ట్ర సలహా కమిటీ సభ్యుడిగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ఎంపిక య్యారు. ఈ మేరకు కమిషన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్ చైర్మన్ గా శ్రీరంగారావు ఉన్నారు. సలహా సంఘం లో వివిధ వర్గాల నుండి 15 మంది సభ్యులుంటారు. నోటిఫై చేయబడిన సలహా సంఘ సభ్యుల పదవీకాలం మూడు సంవత్సరాల పాటు ఉంటుంది.



## ఆరోగ్య మిత్రల సమ్మె విరమణ

- మంత్రి రాజనర్సింహాతో చర్చలు సఫలం
- వేతనాన్ని రూ.19,500 కు పెంచుతూ కీలక నిర్ణయం

**జనపదం, హైదరాబాద్ సిటీ :** తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె బాట పట్టిన ఆరోగ్య మిత్రలు సమ్మెను విరమించారు. ఈ మేరకు గురువారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తో జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. ఆరోగ్య మిత్రల ప్రధాన డిమాండ్లు అయిన క్యాడర్ మార్పు (డేటా ఆపరేటర్)ను అంగీకరిస్తూ వేతనాన్ని రూ. 15,600 నుంచి రూ.19,500కు పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం నిర్ణయాన్ని ఆరోగ్యం మిత్రలు స్వాగతించారు. మంత్రి రాజనర్సింహాకు కృతజ్ఞతలు తెలుపుతూ యధావిధిగా ఆరోగ్యశ్రీ సేవల విధులలో పాల్గొంటున్నట్టుగా ఆరోగ్య మిత్రలు ప్రకటించారు.

# అమృత్ టెండర్లలో అవినీతి

- అర్హతలు లేకున్నా సీఎం బంధువుల కంపెనీలకు కాంట్రాక్టులు
- రూ.వందల కోట్ల కాంట్రాక్టులను దక్కించుకున్న వైనం
- నిజాలు నిగ్గు తేల్చాలని కేంద్ర మంత్రులకు కేటీఆర్ లేఖ
- టెండర్లు దక్కించుకున్న కంపెనీలపై ఎంక్వయిరీ వేయాలని డిమాండ్



**జనపదం, బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడుతున్న విషయంలో జోక్యం చేసుకుని నిజాలను నిగ్గు తేల్చాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, టోచన్ సాహూ కు శుక్రవారం ఆయన లేఖ రాశారు. ఇప్పటికే అమృత్ టెండర్ల అవకతవకలపై బీఆర్ఎస్ తో సహా రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ స్పష్టత ఇవ్వాలని అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినా ఒక్క మాట కూడా సమాధానంగా రాలేదని ఆ లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో దాదాపు రూ.1500 కోట్ల టెండర్లు ముఖ్యమంత్రి సొంత బావమరిది కంపెనీకి అర్హతలు లేకున్నా కట్టబెట్టారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి నిజాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ టెండర్ల తాలూకు సమాచారాన్ని బయటకు పొక్కకుండా కాంగ్రెస్ ప్రభు త్వం చీకటి ఒప్పందాలు చేసుకొన్నదన్న విషయాన్ని లేఖలో కేంద్రమంత్రికి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఈ అంశంలో సమాచారం ఇవ్వడం లేదన్నారు. ముఖ్యమంత్రి బావమరిది ఈ మొత్తం వ్యవహారంలో భాగస్వామిగా ఉన్నారని, ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వ నిధులకు సంబంధించిన విషయం అయినందున వెంటనే అమృత్ పథకంలో గత 9 నెలలుగా జరిగిన ప్రతి టెండర్ ని సమీక్షించి, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ టెండర్లను రద్దు చేయాలని కేటీఆర్ కేంద్ర మంత్రిని కోరారు.

### ఎలాంటి అనుభవం లేకున్నా ..

కేవలం ముఖ్యమంత్రి బంధువు అన్న ఏకైక అర్హతతో ఎలాంటి అనుభవం లేకున్నా ఈ టెండర్లను రాష్ట్ర ప్రభుత్వం అయా కంపెనీలకు కట్టబెట్టిందని కేటీఆర్ ఆరోపణ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అటు టెండర్ల విష యాన్ని కానీ, టెండర్లు దక్కించుకున్న కంపెనీల తాలూకు విషయాన్ని కానీ బయటకి పొక్కకుండా మున్సిపల్ శాఖ డిపార్ట్మెంట్ లతో పాటు ఇతర ఈ టెండరింగ్ వెబ్ సైట్లలోనూ సమాచారం ఉంచకుండా మొత్తం వ్యవహారాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నదని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక విమర్శలు చేసిన మేఘ కంపెనీకి కూడా టెండర్లు అప్పజెప్పినట్లు దాదాపు 40 శాతంకు పైగా అంచనాలు పెంచి మరీ పనులను అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయని కేటీఆర్ తన లేఖలో కేంద్ర మంత్రికి తెలియజేశారు.

### బహిర్గతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం అమృత్ టెండర్ల తాలూకు సమాచారాన్ని పూర్తిగా దాచి ఉంచుతున్న నేపథ్యంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని టెండర్ల తాలూకు డాక్యుమెంట్లని వెంటనే బహిర్గతం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ టెండర్లు దక్కించుకున్న కంపెనీల తాలూకు వివరాలను కూడా ప్రజల ముందు పారదర్శకంగా ఉంచాలని తన లేఖలో కోరారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన టెండర్లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి కేటీఆర్ డిమాండ్ చేశారు. అమృత్ పథకం నిధులలో జరుగుతున్న అవినీతిపైన విచారణ జరిపించాలని కోరారు.

### అర్హతలు లేకున్నా కాంట్రాక్టులా..?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డికి చెందిన శోధ కంపెనీ ఇతర కంపెనీలతో కలిసి రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ ప్రాజెక్టుల కాంట్రాక్టులను ఎలాంటి అర్హతలు లేకున్నా దక్కించుకుంటున్న విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ ఎత్తిపోతల కాంట్రాక్టు పనులను సృజన్ రెడ్డి కంపెనీతోపాటు గతంలో రేవంత్ రెడ్డి అనేక ఆరోపణలు చేసిన మేఘా కంపెనీ, కేఎన్ఆర్ కంపెనీలకు కాంట్రాక్టులు అప్పజెప్పినట్టు కేటీఆర్ తన లేఖలో కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కేఎన్ఆర్ కంపెనీలో ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి వాటాలు ఉన్నాయన్న విషయాన్ని గుర్తించాలని కేటీఆర్ కోరారు.

### చర్యలు తీసుకోవాలి

మొత్తం తొమ్మిది నెలల కాలంలో రాష్ట్రంలో పురపాలక శాఖ పరిధిలో జరిగిన అన్ని టెండర్లలోను ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో కొనసాగే కార్యక్రమాల తాలూకు టెండర్ల విషయంలో నిజాలను నిగ్గు తేల్చి ప్రజల ముందు ఉంచాలని కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రులను కేటీఆర్ కోరారు. రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి తో పాటు మీ సొంత పార్టీ బీజేపీకి చెందిన నేతలు సైతం చేస్తున్న ఆరోపణలపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేస్తున్న అవినీతి కార్యక్రమాలలో కేంద్రానికి కూడా భాగస్వామ్యం ఉందని ప్రజలు నమ్ముతారని ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.

# లడ్డూ వివాదం..

- జగన్ పై చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు
- కలకలం రేపిన కల్తీ నెయ్యి వ్యవహారం
- అంతా కట్టు కథ : మాజీ సీఎం జగన్
- అంత తక్కువ ధరకు నాణ్యమైన నెయ్యి ఎలా ఇస్తారు : టీటీడీ ఈవో శ్యామలరావు
- ఆందోళనలో భక్తులు..
- విచారణకు ఆదేశించిన సర్కార్..

**జనపదం, తిరుపతి :** తిరుమలలో లడ్డూ వివాదం కొనసాగుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో శ్రీవారి భక్తులకు లడ్డూ వ్యవహారం ఆందోళన కల్గిస్తున్నది. ఈ నేపథ్యంలో మాజీ సీఎం జగన్ దీనిపై కౌంటర్ ఇవ్వగా టీటీడీ ఈవో శ్యామలారావు సైతం అధికారికంగా కొన్ని విషయాలు వెల్లడించారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, అక్కడి మంత్రులు లడ్డూల తయారీపై విమర్శలు చేస్తున్నారు.

### కల్తీ నెయ్యి వ్యవహారం కట్టు కథ



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దేవుళ్లను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. వంద రోజుల పాలనపై ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి అంటూ కట్టుకథ అల్లారని దుయ్యబట్టారు. గత రెండు రోజులుగా తిరుమల లడ్డూ కల్తీపై వస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టారు. శుక్రవారం తాడేపల్లి నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా అంటూ ప్రశ్నించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న చంద్రబాబు వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సుప్రీంకోర్టుకు, ప్రధానికి లేఖ రాస్తానని వెల్లడించారు. అన్ని నిబంధనలు, మూడుసార్లు టెస్టింగ్‌ల తరువాతే వచ్చే రిపోర్టు అనంతరం నెయ్యి లడ్డూ తయారీకి వెళ్తుందని అన్నారు. గత టీడీపీ, వైసీపీ హయాంలో నెయ్యి ప్రమాణాలు లేవని టీడీపీ 16 సార్లు, వైసీపీ 18 సార్లు ట్యాంకర్లను తిరిగి పంపించిందని గుర్తు చేశారు. కల్తీ జరిగిందని తప్పుడు ప్రచారంతో దారుణ అబద్ధాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీల నుంచి, ప్రజల నిలదీతల నుంచి దృష్టిని మరల్చడానికి ఈ నాటకం వాడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి భక్తుల మనోభావాలు, టీటీడీ ఆలయ పవిత్రతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

### వైవీ సుబ్బారెడ్డి గొప్ప భక్తుడు

వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తిరుమలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, ల్యాబ్‌లను మెరుగుపర్చామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తెలిపారు. బోర్డు తీసుకున్న నిర్ణయాల్లో ప్రభుత్వ ప్రమేయం ఉండదని అన్నారు. వైవీ సుబ్బారెడ్డి 45 సార్లు అయ్యప్పమాల వేసుకున్నగొప్ప భక్తుడని కొనియాడారు. తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్న చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రిగా కావడం ఆంధ్రప్రదేశ్ దౌర్భాగ్యమని అన్నారు .



### నెయ్యి నాణ్యత 20 పాయింట్లే..



ల్యాబ్ పరీక్షల్లోనే నెయ్యి నా ణ్యత లేదని తేలిందని టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. జులై 6న నెయ్యిని ప్రయోగ శాలలకు పంపామని, వారంలో నివేదికలు వచ్చాయని వెల్లడించారు. ల్యాబ్ రిపోర్టు రెండు విభాగాలుగా ఇచ్చారని, నెయ్యిలో భారీగా కల్తీ జరిగినట్లు నివేదికలు తేల్చాయని స్పష్టం చేశారు. 100 పాయింట్లు ఉండాల్సిన నెయ్యి నాణ్యత 20 పాయింట్లే ఉందని తెలిపారు. నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసినట్లు ఎన్‌డీడీబీ తేల్చిందని పేర్కొన్నారు. కల్తీ జరిగిందని తేలిన వెంటనే చర్యలు చేపట్టామని చెప్పారు. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీ కూడా వేశామని వెల్లడించారు. నెయ్యి నాణ్యత పరికరాలను ఎన్‌డీడీబీ విరాళంగా ఇచ్చిందని ఈవో చెప్పారు. సుమారు రూ.75 లక్షల విలువైన పరికరాలను ఎన్‌డీడీబీ విరాళంగా ఇచ్చిందని తెలిపారు. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ ఉందని పేర్కొన్నారు. టీటీడీకి నెయ్యి సరఫరా చేసే సంస్థలు మొత్తం ఐదు ఉన్నాయని, అందులో ఒక్క ఏఆర్ ఫుడ్స్ సంస్థతోనే ఇబ్బందులని ఈవో శ్యామలరావు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## పవిత్రతను కాపాడండి..



- భక్తుల మనోభావాలను రక్షించండి..
- అన్యమతస్తులకు ఉద్యోగాలతోనే ఉపద్రవం..
- గత సర్కార్ చర్యలపై విచారణ జరిపించండి..
- ఏపీ సీఎంకు కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ...

**జనపదం, కరీంనగర్:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ విషయంపై ఏపీ సీఎం చంద్రబాబుకు ఆయన లేఖ రాశారు. లడ్డూ ప్రసాదం విషయమై శ్రీవారి భక్త కోటిని, యావత్ ప్రపంచంలోని హిందువుల మనోభావాలను తీవ్రంగా కలిచి వేస్తోందన్నారు. శ్రీవారి పవిత్రతను దెబ్బతీశారని, అన్యమత ప్రచారం జరుగుతోందని గతంలో ఫిర్యాదులు వచ్చినా గత పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. ఎర్రచందనం కొల్లగొడుతూ ఏడు కొండలవాడిని రెండు కొండలకే పరిమితం చేశారని చెప్పినా స్పందించలేదన్నారు. జంతువుల కొవ్వును లడ్డూ ప్రసాదంలో వినియోగించారని మీరు (చంద్రబాబు) చేసిన వ్యాఖ్యలతో కల్తీ నిజమేనని యావత్ హిందూ సమాజం భావిస్తోందన్నారు. దీనిని హిందూ ధర్మంపై దాడికి భారీ కుట్ర జరిగినట్లుగానే భావిస్తున్నామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. లడ్డూ ప్రాముఖ్యతను తగ్గించడానికి, టీటీడీపై కోట్లాది మంది భక్తులకు ఉన్న విశ్వాసాన్ని సడలించేందుకు ఈ కుట్ర చేశారన్నారు. అన్యమతస్తులకు టీటీడీ పగ్గాలు అప్పగించడం, అన్యమతస్తులకు ఉద్యోగాల్లో అవకాశం కల్పించడంవల్లే ఈ దుస్థితి వచ్చిందని బండి సంజయ్ పేర్కొన్నారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపిస్తేనే సమగ్ర దర్యాప్తు జరిగి వాస్తవాలు నిగ్గు తేలే అవకాశముందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రయోజనాలను పూర్తిగా పక్కనపెట్టి హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. తక్షణమే సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాన్నారు. హిందూ ధార్మిక క్షేత్రంలో అన్యమత ప్రచారం కూడా పూర్తిగా నిషేధించాలన్నారు. అన్యమతస్తులకు టీటీడీ పగ్గాలు అప్పగించొద్దని, వారికి టీటీడీలో ఉద్యోగాలివ్వకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని, తిరుమల కొండ పవిత్రతపై, లడ్డూ ప్రసాదాలపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని ఏపీ సీఎం చంద్రబాబును బండి సంజయ్ కోరారు.

## బాపూజీ పట్టుదల ప్రభావితం చేసింది..

- ఉద్యమ వేళ ఆయన పోరాటమే స్ఫూర్తి..
- మాజీ సీఎం కేసీఆర్..
- కొండా లక్ష్మణ్ కు ఘనంగా నివాళి..



**జనపదం, హైదరాబాద్ సిటీ :** తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం తన జీవితకాలం పోరాడిన తొలితరం నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన బాపూజీ స్ఫూర్తి తాను సాగించిన చివరి దశ రాష్ట్ర సాధన పోరాటంలో ఇమిడివున్నదన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుని ఆయన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ కోసం తాను బయలుదేరిన నాటి ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణ వ్యతిరేక ప్రభుత్వాల వత్తిడికి తలొగ్గకుండా బాపూజీ తన జలదృశ్యం నివాసాన్ని ఉద్యమ వేదికగా నిలపడం తన తెలంగాణ పోరాటప్రస్థానంలో మరిచిపోలేనిదని కేసీఆర్ అన్నారు. బాపూజీ ప్రదర్శించిన నిక్కశ్చితనం, నిరాడంబరత లక్ష్య సాధనకోసం తాను కనబరిచిన పట్టుదల తననెంతో ప్రభావితం చేశాయని కేసిఆర్ గుర్తుచేసుకున్నారు. న్యాయవాదిగా, రాజనీతిజ్ఞుడుగా స్వాతంత్రోద్యమకాలం నుంచి రాష్ట్ర సాధన చివరిదశదాకా బాపూజీ చేసిన కృషిని రేపటి తరాలకు అందించే దిశగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయన స్మారకార్థం పలు కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కొనసాగిన బీఆర్ ఎస్ పదేండ్ల ప్రగతి పాలనలో కొండా లక్ష్మణ్ బాపూజీ అశయాలు ఇమిడివున్నాయని కేసీఆర్ వివరించారు

## రెండు రోజుల్లో అవన్నీ కూల్చుడే..

- హిమాయత్ సాగర్ వైపు హైడ్రా చూపు
- వివరాలతో కదులుతున్న కమిషన్
- బడా నేతలవే అని నిర్ధారణ

**జనపదం, హైదరాబాద్ :** హైడ్రా నెక్ట్స్ ఫోకస్ హిమాయత్ సాగర్. ఇక్కడ కేంద్ర మాజీ మంత్రులు, వ్యాపారవేత్తల ఫామ్ హౌజ్‌లతోపాటు ఇతర 83 అక్రమ నిర్మాణాలున్నట్లు అధికారులు గుర్తించారు. మరో రెండు రోజుల్లో వీటిని నేలమట్టం చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా హిమాయత్ సాగర్ వైపు హైడ్రా బుల్డోజర్లు కదలుతున్నాయి. హిమాయత్ సాగర్ లో ఆక్రమణలను మరో రెండు రోజుల్లో నేలమట్టం చేయనున్నారు. ఇప్పటికే వాటర్ బోర్డు హైడ్రాకు పూర్తి నివేదిక అందించగా హైడ్రా చీఫ్ రంగనాథ్ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. ఈ మేరకు గురువారం సచివాలయంలో ఉన్నతాధికారులతో రంగనాథ్ సమావేశమవగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హిమాయత్‌సాగర్ ఆక్రమణల వివరాలకు సంబంధించి హైడ్రాకు వివరించినట్లు తెలుస్తోంది. ఇందులో కేంద్ర మాజీ మంత్రులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, పలు పార్టీల నాయకుల ఫాం హౌజ్‌లు, ఇతర నిర్మాణాలతో పాటు మొత్తం 83 ఆక్రమణలను అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఇండ్లు, షెడ్లు, తాత్కాలిక నిర్మాణాలు, ప్రహరీలతో పాటు 10 పర్మినెంట్ నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించారు. వీటి కూల్చివేతల విషయాన్ని హైడ్రా ముందుగానే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తోందని, 1908లో వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకుని 1927లో ఈసా నదిపై హిమాయత్ సాగర్‌ను నిర్మించారు.

గత నెల 18వ తేదీన గండిపేటలోని చిలుకూరు, ఖానాపూర్ గ్రామాల పరిధిలో 15 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 24 ఆక్రమణలను తొలగించింది. ఇక ఉస్మాన్‌సాగర్‌తో కలిసి ఒకప్పుడు హైదరాబాద్‌కు ప్రధాన తాగు నీటి వనరుగా ఉంది. జనాభా పెరుగులతో ప్రభుత్వాలు కృష్ణా, గోదావరి జలాలు అందుబాటులోకి రావడంతో హిమాయత్ సాగర్ ఆక్రమణకు గురైంది.



## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి

**జనపదం, బ్యూరో :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పెళ్లయిన ప్రతి ఆడబిడ్డకు రూ.లక్ష 116తో పాటు తులం బంగారం ఇస్తామన్నారని, ఎప్పుడు ఇస్తారని...? ఆమె ప్రశ్నించారు. శుక్రవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనా రు. ఈ సందర్భంగా 35 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అధికారం కోసం కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చి, ఇప్పుడు అమలు చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. ఆడబిడ్డలకు రూ.లక్ష 116లతో పాటు తులం బంగారం ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. కాంగ్రెస్ వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీలు అటకెక్కినట్లేనని విమర్శించారు. కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, తహసీల్దార్ ఇందిరా దేవి, కమిషనర్ జి.రఘు, పాల్గొన్నారు.



## రైస్ మిల్లో ఎన్ ఫోర్స్ మెంట్ దాడులు

**రూ. 7.50 కోట్ల సీఎంఆర్ ధాన్యం మాయం**

**జనపదం, హనుమకొండ :** ఎల్కతుర్తి మండలం పెంచికలపేటలోని బాలాజీ ఇండస్ట్రీస్ లో ఎన్ఫోర్స్మెంట్, సివిల్ సప్లై అధికారుల దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా రూ. 7.50 కోట్ల సీఎంఆర్ ధాన్యం మాయమైనట్టు నిర్ధారణకు వచ్చారు. వివరాలిలా ఉన్నాయి. 2021–22, 2022–23 సంవత్సరాలకు గాను 6339 టన్నుల ధాన్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులు సీఎంఆర్ కు కేటాయించారు. 4,310 టన్నుల బియ్యాన్ని మిల్లు యజమాని తిరిగి ఇవ్వాల్సి ఉంది కానీ, కేవలం 1889 టన్నుల బియ్యాన్ని మాత్రమే ఇచ్చారు. మిగతా 3,521 టన్నుల ధాన్యం మిల్లులో ఉండాల్సి ఉండగా, కేవలం 205 టన్నుల ధాన్యం మాత్రమే నిల్వ ఉన్నట్లు ఆఫీసర్లు గుర్తించారు. మిగతా ధాన్యం మిల్లు యజమాని ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకున్నట్లు తేలింది. కనపడని ధాన్యం విలువ సుమారు రూ.7.50 కోట్లు ఉంటుందని సివిల్ సప్లయ్, ఎన్ఫోర్స్మెంట్ ప్రత్యేకాధికారి ఎల్ లక్మారెడ్డి తెలిపారు. ప్రభుత్వం గడువు ఇచ్చినప్పటికీ మిల్లుల యజమానులు స్పందించకపోవడంతో ఈ దాడులు చేస్తున్నట్లు వివరించారు. మిల్లు యజమాని రవీందర్ రెడ్డిపై క్రిమినల్ కేసులకు సిఫారసు చేయనున్నట్లు తెలిపారు. దాడుల్లో డీటీ సీఎస్ నాగేంద్ర ప్రసాద్, ఫుడ్ ఇన్ స్పెక్టర్ సదానందం, టెక్నికల్ అసిస్టెంట్ కనకాచారి ఉన్నారు.



# నెక్స్ట్ ఎవరూ..?

**కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత, జరిగిన అవినీతి.., తదితరాలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ వేగవంతం చేసింది. ఇప్పటికే ఒక విడత ఎంక్వైరీ చేసిన కమిషన్ తాజా శుక్రవారం నుంచి రెండో విడత కార్యక్ర మానికి శ్రీకారం చుట్టింది. ముందు కిందిస్థాయి నుంచి ప్రారంభించి, ఆఖరున అంటే తర్వాయి మాజీ సీఎం కేసీఆర్, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావే లక్ష్యంగా విచారణ స్పీడప్ చేసింది. సమగ్ర విచారణ అనంతరం రాష్ట్ర సర్కార్ కు పూర్తి వివరాలతో కూడిన నివేదకను సమర్పించడానికి కమిషన్ వడివడిగా ముందుకు సాగుతున్నది.**

జనపదం, బ్యూరో

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై రీసెర్చ్ లేబొరేటరీ ఇంజినీర్లు మరిన్ని కీలక అంశాలు వెల్లడించారు. ఓవైపు రీసెర్చ్ జరుగుతుండగానే మరోవైపు నిర్మాణం జరిగిందని, రీసెర్చ్ పూర్తి కాకున్నప్పటికీ కన్స్ట్రక్షన్ కొనసాగించారని వెల్లడించారు. అయితే, బ్యారేజీల డ్యామేజీకి మోడల్ స్టడీస్ కు సంబంధం లేదని పేర్కొన్నారు. అయినా మోడల్ స్టడీస్ పూర్తి కాకముందే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని రీసెర్చ్ ఇంజినీర్లు కమిషన్ ఎదుట ఒప్పుకొన్నారు. నిర్మాణానికి ముందు, మధ్యలో, తర్వాత కూడా మోడల్ స్టడీస్ చేశామని పూర్తి కాకముందే పనులు మొదలయ్యాయని వివరించారు. శుక్రవారం జస్టిస్ ఘోష్ కమిషన్ ఓపెన్ కోర్టులో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్చ్ లేబొరేటరీ అధికారులు, ఇంజినీర్లను ప్రశ్నించింది. ఇప్పటికే వారంతా అఫిడవిట్లు దాఖలు చేయగా ఈ అఫిడవిట్ల ఆధారంగా వారిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. ప్రధానంగా మూడు బ్యారేజీల నిర్మాణానికి ముందు మోడల్ స్టడీస్ చేశారా.. లేదా.? అని రీసెర్చ్ ఇంజినీర్లను కమిషన్ ప్రశ్నించింది. నిర్మాణానికి ముందు, మధ్యలో, పూర్తయిన తర్వాత కూడా మోడల్స్ నిర్వహించినట్లు రీసెర్చ్ ఇంజినీర్లు కమిషన్ ముందు చెప్పారు.

**బఫెల్ బ్లాక్ లో మార్పులకు నివేదిక..**

మోడల్ స్టడీస్ తర్వాత బఫెల్ బ్లాక్ లో మార్పులు సవరణలు చేయడానికి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామని, కానీ, అప్పటి ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేసిందని అధికారుల బృందం తెలిపింది. మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజీలు డ్యామేజీ కావడానికి నీళ్లు స్టోరేజీ చేయడమే ప్రధాన కారణమని కమిషన్ కు తెలిపారు. వరద ఎక్కువగా వచ్చినప్పుడు గేట్లను ఎత్తకుండా ఫీల్డ్ అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా నీళ్లు నిలువ చేయాలని ఎవరు ఆదేశించారని., అన్నారం బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని మార్చిన అంశం రీసెర్చ్ ఇంజినీర్ల దృష్టిలో ఉందా..? అని ప్రశ్నించింది. 2017 నుంచి 2023 వరకు రీసెర్చ్ టీం ఆధ్వర్యంలో మోడల్ స్టడీస్ జరిపినట్లు వివరించారు. ఓ వైపు నిర్మాణం మరో వైపు రీసెర్చ్ అన్నట్టుగా సాగిందని వివరించారు. ఫ్లడ్ రిలేటివ్ వెలోసిటీని గేట్లు ఎత్తకుండా చేశారని అధికారులు కమిషన్ కు వివరించారు. సెకనుకు 3 నుంచి 6 మీటర్ల వేగాన్ని గేట్లు తక్కువ ఎత్తు ఎత్తి టెస్ట్ చేశారని, ఆ తర్వాత 15 మీటర్లకు పెంచారని చెప్పారు. దాని వల్లే బ్యారేజీ ముందు టెయిల్ వాటర్ లేక కొట్టుకుపోయిందని తెలిపారు. టెయిల్ వాటర్ లెవల్ మెయింటేన్ చేయాల్సిన బాధ్యత ఫీల్డ్ ఇంజినీర్లదేనని అన్నారు. మేడారం. సుందిళ్ల, అన్నారం బ్యారేజీలపై 12 రిపోర్టులను టీజీఈఆర్ఎల్ జేడీ కమిషన్ కు అందజేసింది. నిబంధనల ప్రకారమే టీఎస్ ఈఆర్ఎల్ పని చేసిందని కమిషన్ ఎదుట ఇంజినీర్లు స్పష్టం చేశారు. లొకేషన్, సీడీఓ అథారిటీ నివేదిక ఆధారంగా రీసెర్చ్ చేశామని, మొత్తం మూడు బ్యారేజీల్లో 2016 నుంచి 2023 వరకు మోడల్ స్టడీస్ చేసినట్లు వివరించారు. ఈ రీసెర్చ్, బఫెల్ బ్లాక్ అంశాలపై కమిషన్ పలు ప్రశ్నలను చీఫ్ ఇంజినీర్ శ్రీదేవిని ప్రశ్నించింది. కానీ, వాటికి సమాధానం ఇవ్వలేదు. పలు ప్రశ్నలకు సమాధానాలు తనకు తెలియదని చెప్పడంతో కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది.

### కీలక వివరాల సేకరణలో..

మరోవైపు కీలకమైన వివరాలను సేకరించే పనిలో కమిషన్ నిమగ్నమైనట్లు తెలిసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పునరాకృతి ద్వారా కాళేశ్వరంను చేపట్టడంతో పాటు ప్రాణహిత ప్రాజెక్టును ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పరిమితం చేసిన విషయం విదితమే. ఇందుకు సంబంధించి క్యాబినెట్ చేసిన తీర్మానాల వివరాలను కోరినట్లు తెలిసింది. దీంతోపాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పనులకు సంబంధించి కూడా తీర్మానాలను కోరినట్లు అత్యంత విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. అయితే దీనిపై తమకు సమాచారం లేదని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వర్గాలు తెలిపాయి. మరోవైపు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఫైనల్ రిపోర్ట్ త్వరగా అందేలా చూడటంతో పాటు, గతంలో నీటిపారుదలశాఖ నుంచి కోరిన సమాచారం కూడా ఇవ్వాలని పీసీ ఘోష్ కమిషన్ కోరినట్లు తెలిసింది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల ఆనకట్టలపై కూడా విచారణ పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని కోరగా ఇప్పటివరకు రాలేదని పేర్కొన్నట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి జరిగిన అక్రమాలు, సర్కార్ నిధుల దుర్వినియోగం ఇలా అన్ని అంశాలపైన ఉన్న రికార్డులన్నీ అందజేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం.

## కమిషన్ ముందుకు కేసీఆరే.. అని లీకులు..

- వేగంగా 'కాళేశ్వరం' విచారణ..
- పూర్తివివరాలతో కూపీ లాగుతున్న కమిషన్
- శుక్రవారం ఇంజినీర్ల ఎంక్వైరీ..
- రీసెర్చ జరుగుతుండగానే కన్స్ట్రక్షన్ జరిగినట్టు వెల్లడి..
- మూడు బ్యారేజీలపై రీసెర్చ ఇంజినీర్ల క్లారిటీ
- నీళ్లు స్టోరేజ్ చేయడం వల్లే మేడిగడ్డ డ్యామేజీ
- వరద వచ్చినప్పుడు గేట్లు ఎత్తడంలో నిర్లక్ష్యం
- భారీగా నీటిని నిల్వ చేయడంతో బ్యారేజీలో సమస్యలు
- బఫెల్ బ్లాక్లో మార్పులకు నివేదించాం.. ప్రభుత్వం పక్కన పెట్టిందని వెల్లడి
- ఘోష్ కమిషన్ ఎదుట తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్చ్ లేబోరేటరీ అధికారులు, ఇంజినీర్ల వివరణ

### కాళేశ్వరంపై చేసిన తీర్మానాలు ఇవ్వండి

**-రాష్ట్ర సర్కార్ను కోరిన జస్టిస్ ఘోష్ కమిషన్**



కాళేశ్వరం ప్రాజెక్ట్పై న్యాయ విచారణను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వేగవంతం చేయగా కాళేశ్వరంపై నాటి మంత్రివర్గ నిర్ణయాలు, తీర్మానాలు ఇవ్వాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర సర్కార్ను కోరింది. శుక్రవారం నుంచి తదుపరి విచారణ ప్రారంభిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఈ దఫా మరో 25 మంది వరకు ఇంజినీర్లను ప్రశ్నించనుంది. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి మంత్రివర్గం చేసిన తీర్మానాలతో సహా కేబినెట్ రూల్బుక్ అందజేయాలని రాష్ట్ర సర్కార్ను కమిషన్ కోరినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ ఆనకట్టలో ఓ బ్లాక్ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీ నేపథ్యంలో ప్రభుత్వం న్యాయవిచారణకు ఆదేశించిన విషయం విదితమే. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్, ఇందులో భాగస్వాములైన ఇంజినీర్లు, అధికారులను విచారించి అఫిడవిట్లు తీసుకుని, వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేపట్టారు. తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్చ్ ల్యాబొరేటరీకి చెందిన ఆరుగురు ఆఫీసర్లను శుక్రవారం క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు.

కమిషన్ ఎదుట ఇచ్చే సమాధానం సరికాదని, పని చేసే సమయంలో ఏం చేశారో, ఏమేం గుర్తుకు ఉందో అదంతా చెప్పాలని పీసీ ఘోష్ వ్యాఖ్యానించారు.

**విచారణకు ఏడుగురు సీఈలు, అధికారులు..**

జలసౌధలో ఇవాళ కాళేశ్వరం కమిషన్ నిర్వహించిన ఓపెన్ కోర్టుకు ఏడుగురు చీఫ్ ఇంజినీర్లు హాజరయ్యారు. గతంలో సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ ప్రశ్నించింది. ఇంజినీర్ల తోపాటు అడ్మినిస్ట్రేషన్ అధికారులనూ కమిషన్ ప్రశ్నించింది. ఒక్కొక్కరినీ విడివిడిగా ప్రశ్నలు అడిగింది. మోడల్ స్టడీస్ పైనే కమిషన్ ప్రధానంగా దృష్టి సారించింది. కాగా, కాళేశ్వరం కమిషన్ విచారణ సందర్భంగా అఫిడవిట్లు ఇచ్చిన అందరినీ క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. విచారణలో భాగంగా సుమారు 65 మంది అధికారులు న్యాయవిచారణ కమిషన్ ఎదుట అఫిడవిట్లు దాఖలు చేశారు. ఇందులో ఇంజినీర్లతో పాటు ఐఏఎస్ అధికారులు, పలువురు గుత్తేదారులు ఉన్నారు. మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్కుమార్ కూడా ఇటీవల అఫిడవిట్ ఇచ్చారు. వీరందరినీ క్రాస్ ఎగ్జామినేషన్కు పిలవనున్నారు. వీరు ఎక్కువ మంది ఉన్న నేపథ్యంలో కమిషన్ ఓ న్యాయవాదిని కూడా నియమించుకొనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేసిన ఇంజినీర్ల వివరాలను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కోరింది. 2015 నుంచి ఇప్పటివరకు పనిచేసిన చీఫ్ ఇంజినీర్లు, ఎస్ఈలు, ఈఈ, డీఈఈ, ఏఈఈ, ఏఈల వివరాలను తక్షణమే ఇవ్వాలని ఈఎన్సీ(పరిపాలన)కి సూచించింది. ఈ మేరకు నీటిపారుదలశాఖ అదనపు కార్యదర్శి ఎన్.శంకర్ ఆర్డర్స్ జారీ చేశారు.





# కొత్త మార్కెట్ కమిటీలు...

**(మొదటిపేజీ తరువాయి)** నియమిస్తామని చెప్పారు. నూతనంగా ఎన్నికైనా పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

**ఏఏ మార్కెట్ కు..?**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వీర్నపల్లి, రాచల బొప్పారం, గంభీరావుపేట, పోతుగల్, పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, జూలపల్లి, జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్, మేడ్చల్ జిల్లాలోని కూకట్ పల్లి, వనపర్తి జిల్లాలోని పెబ్బేరు, రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ళ, నారాయణపేట జిల్లాలోని నారాయణపేట, మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం, వికారాబాద్ జిల్లాలోని మర్పల్లి, ధరూర్, రంగారెడ్డి జిల్లాలోని గడ్డిఅన్నారం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు చైర్ పర్సన్లను, వైస్ చైర్ పర్సన్లతో పాటు నూతన పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**ఎవరెవరు..?**

సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా వేముల స్వరూప, వైస్ చైర్ పర్సన్ గా నేరేళ్ళ నర్సయ్య, వీర్నపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా లకావత్ రాములు, వైస్ చైర్ పర్సన్ గా లెంకల లక్ష్మణ్, రాచల బొప్పారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా షేక్ షబ్బీర్ బేగం, వైస్ చైర్ పర్సన్ గా గుండడి రాంరెడ్డి, గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా కొమిరిశెట్టి విజయ, వైస్ చైర్ పర్సన్ గా పత్తూరి అంజిరెడ్డి, పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా తలారి రాణి, వైస్ చైర్ పర్సన్ గా వేముల రాంరెడ్డి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఈర్ల స్వరూప, వైస్ చైర్ పర్సన్ గా కూర మల్లారెడ్డి, జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా గండు సంజీవ్, వైస్ చైర్ పర్సన్ గా కొమ్ము పోచాలు, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా అనతద్పుల పుష్పలత, వైస్ చైర్ పర్సన్ గా ఎట్టేడి నారాయణరెడ్డి, కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా కే. పుష్పరెడ్డి, వైస్ చైర్ పర్సన్ గా జి.ప్రకాశ్ ముదిరాజ్, పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఎ.విజయలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ గా ఎం.ఎల్లస్వామి గౌడ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా గడ్డమీది పెంటయ్య, వైస్ చైర్ పర్సన్ గా బెగారి రాములు, నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఆర్.శివారెడ్డి, వైస్ చైర్ పర్సన్ గా కొనంగేరి హనుమంతు, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా గంట సంజీవ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గా పెద్దబోయిన అయిలయ్య, ధరూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా కే.విజయ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గా లింగంపల్లి అశోక్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఎల్లనొల్ల మహేందర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గా జి.మల్లేష్ యాదవ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా చిలుక మధుసుదన్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గా సిహెచ్ భాస్కర చారిని నియమించారు.



# లడ్డూగాని పెళ్లి సాంగ్

సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం మ్యాడ్. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించిన యూత్ ఫుల్ ఎంటర్టైనర్కు సీక్వెల్గా వస్తున్న ప్రాజెక్ట్ మ్యాడ్ స్క్వేర్. ఇప్పటికే సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ చొక్కా, లుంగీలో స్టైలిష్గా నడుచుకుంటూ వస్తున్న ఫస్ట్ లుక్తోపాటు లడ్డూగాని పెళ్లి సాంగ్ ప్రోమో నెట్టింట వైరల్ అవుతోంది. ముందుగా అందించిన అప్డేట్ ప్రకారం ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ను లాంచ్ చేశారు. లడ్డూగాని పెళ్లి సాంగ్ సినిమాకే హైలెట్గా నిలువబోతుందని వీడియో సాంగ్ చెప్పకనే చెబుతోంది. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో, మంగ్లీ పాడారు. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన ఈ పాటతో థియేటర్లు దద్దరిల్లడం పక్కా అని అర్థమవుతోంది.



# వీరమల్లు.. వచ్చేస్తున్నాడు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ హీరోయిన్ నిధి అగర్వాల్ హీరోయిన్ గా దర్శకుడు జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా చిత్రం "హరిహర వీరమల్లు". పవన్ మొట్టమొదటి పాన్ ఇండియా సినిమా ఇది కాగా ఈ చిత్రంలో ఆయన వారియర్ రోల్ లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమా నిర్మాత ఏ ఎం రత్నం పవన్ కళ్యాణ్ ని రీసెంట్ గానే కలవడం.., షూటింగ్ కూడా అతి త్వరలోనే స్టార్ట్ చేస్తామని వారు తెలిపారు. అయితే ఇప్పుడు మేకర్స్ పవన్ పై సినిమా నుంచి ఒక పవర్ఫుల్ స్టిల్ ని రిలీజ్ చేసి సినిమా షూటింగ్ లో పవన్ మళ్లీ ఈ సెప్టెంబర్ 23 నుంచో జాయిన్ కాబోతున్నట్టు బిగ్ అప్డేట్ అందించారు. అయితే ఈ సినిమా షూటింగ్ ఇంకా కొన్ని రోజులు మాత్రమే బ్యాలన్స్ ఉంది. మరి ఇది పూర్తి చేసుకొనే ఈ ఏడాదిలోనే రిలీజ్ వస్తుందా లేక వచ్చే ఏడాదికి వెళుతుందా అనేది చూడాలి.

# జానీ మాస్టర్ కు 14 రోజులు రిమాండ్..

లైంగిక వేధింపుల ఆరోపణల్లో టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ను పోలీసులు అరెస్టు చేశారు. జానీని ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరచగా.. 14రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. ఆ తర్వాత ఆయనను



చంచల్గూడ జైలుకు తరలించారు. జానీ మాస్టర్ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలను వెల్లడించారు. నేరాన్ని జానీ అంగీకరించినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్ట్లో పేర్కొన్నారు. 2019లో జానీతో బాధితురాలు పరిచయమైనట్లు పోలీసులు పేర్కొన్నారు. దురుద్దేశంతోనే జానీ ఆమెను అసిస్టెంట్గా చేరుకున్నాడని చెప్పారు. 2020లో ముంబయిలోని హోటల్లో జానీ లైంగిక దాడికి పాల్పడ్డాడని.. ఆ సమయంలో బాధితురాలి వయసు 16 సంవత్సరాలని చెప్పారు. నాలుగేళ్ల తర్వాత బాధితురాలిపై జానీ పలుసార్లు లైంగిక దాడి జరిపాడని రిమాండ్ రిపోర్ట్లో పేర్కొన్నారు. జానీ భార్య సైతం బాధితురాలిని బెదిరింపులకు పాల్పడిందని రిపోర్ట్లో పేర్కొన్నారు. ఇక జానీ మాస్టర్ తరపు న్యాయవాదులు బెయిల్ కోసం రంగారెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. జానీ తాను లైంగిక వేధింపులకు పాల్పడలేదని.. కావాలనే కొందరు తనపై ఫిర్యాదు చేయించారని ఆరోపించినట్లు సమాచారం. న్యాయపరంగా పోరాడి నిజాయితీగా బయటకు వస్తానని.. కేసులో తనను ఇరికించిన వ్యక్తులను వదిలిపెట్టనని హెచ్చరించాడు.





# ఫియర్ ట్రైలర్..

**టాలీవుడ్లో** తెరకెక్కుతున్న సైకలాజికల్ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ 'ఫియర్' ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుని రిలీజ్కు రెడీ అయ్యింది. ఇటీవల ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ కాగా, అది ప్రేక్షకుల్లో మంచి బజ్ని క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమా నుంచి తాజాగా టీజర్ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్ర టీజర్ ఆద్యంతం సస్పెన్స్ థ్రిల్లర్ అంశాలు ప్రేక్షకుల్లో ఉత్కంఠను క్రియేట్ చేసింది. వేదిక తన నటనతో ఈ సినిమాకే హైలైట్గా నిలవనుందని ఈ టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఈ సినిమాలో అర్విందు కృష్ణ, సాహితి దాసరి, జయప్రకాశ్, పవిత్రా లోకేష్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను హరిత గోగినేని డైరెక్ట్ చేస్తుండగా ఏఆర్.అభి ప్రొడ్యూస్ చేస్తున్నారు.

Printed and Published Mallika. On behalf of Sri Krishna Vande Jagadgurum Publications, Published at Banjara Hills Road , Erramazill 6-3-562-14, Hyderabad - Telangana 500082.
Printing at Colour Graphics, 2-6-652/12, Amberpet Musarambagh Road ,Hyderabad, 500013 Telangana. Editor Sramik (Responsible for selection of News under the PRB act )
Reg no APTEL / 2012/46581, Phone Number 9849290606, Email ID : janapadham0606@gmail.com